
యూనిట్-I

# 1. దేశమంటే

*- గురజాడ వేంకట అప్పారావు*

**ఆలోచించండి - మాట్లాడండి**



ప్రశ్నలు:


1. చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు?
2. ఇది ఏ సందర్భం అయి ఉంటుంది?
3. మీకు తెలిసిన దేశభక్తి గేయాలు/పాటలు పాడండి.

**ఉద్దేశం:** మన భారతదేశం అతిప్రాచీనమైనది. గొప్ప నాగరికతతో పరిఢవిల్లిన దేశం. ఆదర్శవంతమైన సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లినది. ఈ దేశస్థులమైన మనమంతా ఐకమత్యంగా అన్నదమ్ములవలె ఉండాలనీ ఈర్ష్య, అసూయలను వదలిపెట్టాలనీ, కష్టపడి పనిచేసి దేశాభివృద్ధికి పాటుపడాలని తెల్పుటయే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
2. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివర ఉన్న 'పదాలు - అర్థాలు' పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా;
వొట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి! 1.

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయి;
తిండి కలిగితె కండ కలదోయి
కండ కలవాడేను మనిషోయి! 2.

పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహం పెంచబోకోయి
కత్తివైరం కాల్చవోయి 3.

దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూని యేదైనాను ఒకమేల్
కూర్చి జనులకు చూపవోయి 4.

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయి?
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయి 5.

స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వారికి తోడుపడవోయి
దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి 6.

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయి,
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి 7.

ఆకులందున అణగి మణగి
కవిత కోకిల పలకవలెనోయి
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయి 8.

©SCERT not to be republished

**కవిపరిచయం:**



1. కవిపేరు : గురజాడ వేంకట అప్పారావు.
2. జననం-మరణం : 1862 - 1915
3. జన్మస్థలం : విశాఖజిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామం. వీరి కుటుంబం తాతల కాలంలో కృష్ణాజిల్లా 'గురజాడ' గ్రామం నుండి విశాఖ మండలానికి తరలి వచ్చింది.
4. రచనలు : కన్యాశుల్కం (నాటకం), ముత్యాలసరాలు, పూర్ణమ్మ, సుభద్ర, బిల్హణీయం (అసంపూర్ణ నాటకం), దిద్దుబాటు (కథానిక), మీ పేరేమిటి? (కథానిక), కొండుభట్టీయం (అసంపూర్ణ నాటకం), సారంగధర (ఆంగ్లకవిత), సత్యవతీ శతకం.

**భావం:**

1. దేశాన్ని ప్రేమించాలి. మంచిని పెంచాలి. వ్యర్థమైన మాటలు మాట్లాడకుండా సమాజానికి మేలు చేయాలి.
2. దేశంలో పాడిపంటలు విలసిల్లే విధంగా మనం పాటుపడాలి. తిండి ఉంటే శరీరానికి కండ కలుగుతుంది. కండగలిగినవాడే మనిషి.
3. చదువు నేర్చుకొనేటప్పుడే పోటీతత్త్వం ఉండాలి. వ్యాపారంలోనే వైరం ఉండాలి. వ్యర్థంగా కలహాన్ని పెంచుకోవద్దు. విరోధాన్ని పెంచుకోవద్దు.
4. నాకు ఎంతో దేశాభిమానం ఉందని వట్టి గొప్పలు చెప్పుకోకూడదు. ప్రయత్నించి ప్రజలకు ఏదో ఒక మంచి పని చేసి చూపించాలి.
5. ఇతరుల సంపదలను చూసి ఏడ్చే పాపాత్ములకు ఎక్కడా సుఖం ఉండదు. ఇతరుల మేలును తన మేలుగా భావించే వారికి మేలు కలుగుతుంది.
6. సొంతలాభాన్ని కొంత మానుకొని పొరుగువారికి తోడ్పడాలి. దేశమంటే మట్టి కాదు; మనుషులు.
7. దేశంలోని వారంతా చేయి చేయి కలిపి నడవాలి. అన్ని జాతులవాళ్ళూ, మతాలవాళ్ళూ అందరూ అన్నదమ్ముల్లాగ మెలగాలి.
8. ఆకులచాటున దాగి కవిత్వమనే కోయిల పలకాలి. ఆ పలుకులను విని దేశప్రజలలో అభిమానాలు మొలకెత్తాలి.

© SCERT not to be republished


# ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



1. గేయం దేన్ని గురించి చెప్తోంది?
2. ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడండి.
3. దేశస్థులంతా ఎలా ఉండాలనుకొంటున్నారు?

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది భావం వచ్చే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో చూసి రాయండి.

అ) చదువుకోవడంలో పోటీపడాలి.

ఆ) పనికిరాని వివాదాలు పెంచుకోవద్దు.

ఇ) ప్రజలకు ఒక మేలు చేసి చూపించాలి.

ఈ) చేయి చేయి కలిపి నడవాలి.

2. కింద వాక్యాలు తారుమారయ్యాయి. వాటిని సరిచేసి రాయండి.

దేశమంటే మనుషులోయి

పొరుగువారికి తోడుపడవోయి

సొంతలాభం కొంత మానుకు

దేశమంటే మట్టికాదోయి



3. కింది గేయ పాదాలకు మీ సొంతమాటల్లో భావం రాయండి.

అ) వైరములు వాణిజ్యమందే

ఆ) వొట్టి గొప్పలు చెప్పుకోకోయి

ఇ) సొంత లాభము కొంత మానుకు

ఈ) కవిత కోకిల పలకవలెనోయి.

4. **పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ) ఈ పాఠానికి తగిన శీర్షికను పెట్టండి.

ఆ) జాతులు, మతాలు ఎలా మెలగాలి?

ఇ) దేశమంటే ఏమిటని కవి చెప్పారు?

ఈ) కవిత కోకిల పలుకుల నుండి కవి ఏం ఆశిస్తున్నాడు?

ఉ) సుఖం ఉండనిది ఎవరికి?

## III. స్వీయరచన



1. **కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) దేశంపట్ల మనం ఎలా మెలగాలి?

ఆ) మీరు పాటుపడాల్సిన దారి ఎలా ఉండాలని అనుకుంటున్నారో రాయండి?

ఇ) విద్యలో వ్యాపారంలో ఎలా ఉండాలని అనుకుంటున్నారు?


2. **కింద ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) ఈ గేయభావాన్ని సొంతమాటలలో రాయండి.

ఆ) దేశస్థులంతా ఎందుకు కలిసిమెలిసి ఉండాలి?

ఇ) ఈ గేయకర్తను గురించి, ఈ గేయాన్ని గురించి మీ అభిప్రాయం రాయండి.

## IV. పదజాలం



1. **కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను బ్రాకెట్లలో రాయండి.**

అ) పరుల <u>కలిమికి</u> పొర్లియేడ్చే

1. బలం 2. రణం 3. సంపద ( )

ఆ) దేశమనియెడి <u>దొడ్డ</u> వృక్షం

1. చిన్న 2. గొప్ప 3. చెడ్డ ( )

ఇ) పూను <u>స్పర్థలు</u> విద్యలందె


1. పోటీ 2. పగ 3. యుద్ధం ( )

ఈ) దేశాభిమానం నాకు <u>కద్దని</u>

1. కలదని 2. లేదని 3. కాదని ( )


© SCERT not to be republished


**2. కింది గళ్ళల్లో పాఠంలోని ఒక వాక్యం దాగిఉంది. దాన్ని కనుగొనండి.**



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | రా | ట | ల | హ | స | దు | లోయ్ |
| రా | దు | వ | యు | శ | ఈ | షు | దే |
| ఓం | తా | ధు | ఆ | ప | ను | శ్రీ | ము |
| వ | ళ | పా | ట | మ | ము | ట | వా |
| వ | రం | భే | టే | శ | ర్మ | జా | ల |
| పా | ము | మం | ర | ధి | ర | ళ | ట |
| దా | శ | ధ | షు | కం | వే | జా | టు |
| దే | శ | దా | పో | చే | టు | కా | ర |

**3. కింది వృత్తంలో పాఠానికి సంబంధించిన సూక్తి వుంది. దాన్ని బయటకు తీసి రాయండి.**





జవాబు:

**4. కిందివాటికి సమాధానాలు ఎదురుగా ఉన్న గళ్ళలో రాయండి. రంగుగళ్ళల్లో ఉన్న అక్షరాలు చదివితే ఈ పాఠ రచయిత పేరు వస్తుంది.**

అ) మనకు చదువు చెప్పేవారు బ్రహ్మతో సమానులు.


ఆ) సూర్యునికి మరో పేరు.

ఇ) చిలుకలు ఎక్కువగా తినే కాయ.

ఈ) 'అటవి' కి ప్రకృతి.

ఉ) ఈమెకు మించిన దైవం లేదు.

ఊ) అమ్మ వండి పెట్టే పిండివంట.



ఋ) 'వస్తుంది'కి వ్యతిరేకపదం.

ౠ) 'గోవు' అంటే......

5. **కింది గీతగీసిన పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలలో ఉపయోగించండి.**

అ) పొరుగువారికి తోడుపడవోయి = ____________________

ఆ) గట్టిమేల్ తలపెట్టవోయి = ____________________

ఇ) వొట్టిమాటలు కట్టిపెట్టోయి = ____________________

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒక దానికి సమాధానం రాయండి.**

అ) గురజాడగారు ఒకసారి ఒక పాఠశాలకు వెళ్ళారు. అక్కడి పిల్లలు వీరిని చూడగానే ఆనందంతో గంతులు వేశారు. గురజాడగారు "దేశమంటే"... పాడి వినిపించారు. ఆ తర్వాత ఆ పిల్లలతో ముచ్చటించారు. పిల్లలతో గురజాడగారు ఏం మాట్లాడి ఉంటారో, ఊహించి సంభాషణ రూపంలో రాయండి.

ఆ) ఈ గేయం ఆధారంగా మీ గ్రామాన్ని గురించి గేయం రాయండి.

© SCERT not to be republished

## VI. ప్రశంస



**కిందివాటిలో ఒక దానికి సమాధానం రాయండి.**

అ) చదువులో పోటీపడాలి కదా! మీరు ఏ విద్యార్థితో పోటీపడి చదువుతున్నారు?

ఆ) మీరు దేశంకోసం ఏయే మంచి పనులు చేస్తారు?

## VII. భాషాంశాలు




1. **కింది వాక్యాలను జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| అ) దయచేసి చేయండి. | ( ) | 1. | ప్రశ్నార్థక వాక్యం |
| ఆ) జేబున్నిసా చేయగలదు. | ( ) | 2. | విధ్యర్థక వాక్యం |
| ఇ) వారు రారేమో! | ( ) | 3. | నిషేధార్థక వాక్యం |
| ఈ) స్నానం చేయాలి. | ( ) | 4. | ఆశ్చర్యార్థక వాక్యం |
| ఉ) ఊరంతా తిరిగారా! | ( ) | 5. | సామర్థ్యార్థక వాక్యం |

ఊ) గౌరీ! ఏం చేస్తున్నావ్? ( ) 6. సందేహార్థక వాక్యం
ఋ) చెడ్డ పనులు చేయొద్దు. ( ) 7. ప్రార్థనార్థక వాక్యం
ౠ) నిండు నూరేళ్ళు జీవించు. ( ) 8. ఆశీర్వాదార్థక వాక్యం


**2. కింది పదాలను విడదీయండి. సంధి పేరు తెల్పండి.**



అ) నీవెక్కడ ________ + ________ = ______________
ఆ) మసకైతే ________ + ________ = ______________
ఇ) ఏమైనా ________ + ________ = ______________
ఈ) మతమన్నది ________ + ________ = ______________
ఉ) గతమైతే ________ + ________ = ______________
ఊ) చింతాకు ________ + ________ = ______________
ఋ) నీదేమిటి ________ + ________ = ______________
ౠ) విద్యార్థులు ________ + ________ = ______________
ఎ) రాకుండా ________ + ________ = ______________
ఏ) కవీంద్రుడు ________ + ________ = ______________

## ప్రాజెక్టు పని

మీకు తెలిసిన ఇతర భాషల్లోని దేశభక్తి గేయాలను, వాటి రచయితల పేర్లను సేకరించి పట్టిక రూపంలో రాయండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయంలోని భావానికి తగిన పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | గేయం సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయంలోని పదాలను సొంతమాటల్లో ఉపయోగించగలను. | ఔను / కాదు |
| 5. | గేయాన్ని సంభాషణా రూపంలో రాయగలను. | ఔను / కాదు |
| 6. | గేయాన్ని అభినయిస్తూ పాడగలను. | ఔను / కాదు |

*"కుటుంబంకోసం త్యాగంచేసేవాడు ఉన్నతుడైతే దేశం కోసం త్యాగంచేసేవాడు మహాత్ముడవుతాడు"*

© SCERT not to be republished